
రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల రాజు


మాడుగులలో నానాజీ, హలీమ్‌లను సత్కరిస్తున్న ఎంపీపీ రాజారామ్


గుల్లేపల్లి పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హెచ్ఎం వీరాంజనేయులు


మాకవరపాలెం మండల పరిషత్‌వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ సర్వేశ్వరరావు


బూరుగుపాలెంలో నగదును అందిస్తున్న సర్పంచ్, మాజీ ఎంపీపీ సత్యనారాయణ


కింతాడలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులను సన్మానిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు


ఎ.కోడూరు హైస్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల పిరమిడ్ విన్యాసం


కె.జె.పురంలో చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆటో యూనియన్ సభ్యులు


వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న పార్టీ టౌన్ అధ్యక్షులు శివ, పార్టీ నాయకులు


ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ పద్మావతి


జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి షేయాజ్ ఖాన్

ఆకాశం నిండా మువ్వన్నెల జెండా



మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. ఉద్యోగు లు, విద్యార్థులు, రాజకీయనాయకులు, సామాన్య ప్రజలు అంతా గుండెనిండా దేశభక్తిని నింపుకొని స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, సమరయోధుల త్యాగాల స్ఫూర్తిని స్మరించుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యా లయాలు, విద్యా సంస్థలు, రాజకీయపార్టీ కార్యాల యాల్లో జెండా పండగను వేడుకగా నిర్వహిం చారు.

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

నర్సీపట్నం: నియోజకవర్గ కేంద్రమైన నర్సీపట్నంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, స్వామి, స్టేట్ మాజీ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, పార్టీ నాయకులు తమరాన శ్రీను, చిటీల రాము, యాదగిరి శేషు, మామిడి శ్రీను పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో వి.వి.రమణ జెండాను ఆవిష్కరించారు. ఏవో సుధాకర్, తహసీల్దార్ రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పెదబొడ్డేపల్లి మదుం వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సమీపంలో క్షత్రియ పరిషత్ సంఘం వారు 50 అడుగుల ఎత్తులో జాతీయ పతాక స్థూపాన్ని ఏర్పాటు చేశారు.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.విజయ్, కౌన్సిలర్లు సీహెచ్.పద్మావతి, సీహెచ్.రాజేష్, సంఘ నిర్వాహకులు బంగార్రాజు, మాజీ ఎమ్మెల్సీలు డి.వి.సూర్యనారాయణరాజు, పాకలపాటి రఘువర్మ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. జిల్లా అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో ఎం.శ్యామ్యూల్ జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో ఉషాశ్రీ, ఏవో రమణబాబు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ షీయాజ్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కోర్టు సముదాయంలో ఇటీవల ఏర్పాటుచేసిన విభాగాలతో పాటు ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో చీడిపల్లి తలుపులు జెండాను ఎగురువేశారు. వేములపూడి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్య జాతీయజెండాను ఎగుర వేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న జెండా ఎగుర వేశారు. గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి దమయంతి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్కూల్ హెచ్ఎం రత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అబ్బుర పరిచిన కేజీబీవీ విద్యార్థినుల విన్యాసాలు

మాడుగుల రూరల్: మేజర్ గ్రామ పంచాయతీ కె.జె.పురం సచివాలయం వద్ద సర్పంచ్ జామి రమణబాబు, హైస్కూలు వద్ద స్కూలు కమిటీ చైర్మన్ కర్రి సంతోష్‌కుమార్, మాడుగుల విద్యుత్ ఉప కేంద్రం వద్ద లైన్ ఇన్‌స్పెక్టర్ అప్పా అచ్చిబాబు జెండాను ఆవిష్కరించారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన కేజే పురం హైస్కూల్ విద్యార్థిని ఉషశ్రీకి సర్పంచ్ జామి రమణబాబు రూ.5,000 నగదును,పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కాళ్ల అప్పలనాయుడు రూ.1016 నగదు బహుమతిని అందజేశారు. కె.జె.పురం కూడలిలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి స్థానిక మోదమాంబ ఆటో వర్క్స్ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాడుగుల: స్థానిక తహసీల్దార్ కార్యాలయం, స్థానిక బాలుర హైస్కూల్‌లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, డీటీ ఎం.రాజా పాల్గొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నారాయణరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ జాతీయ జెండా ఎగుర వేశారు. మాడుగుల గ్రామానికి చెందిన స్వాతంత్ర్యసమరయోధులు వారసులు పుట్టా నానాజీ, హలీమ్‌లను ఎంపీపీ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపీపీ వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల రాజు,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంబేడ్కర్,ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో మంగతాయార్,కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్,రావికమతం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రఘువర్మ,కొత్తకోట సహకార సంఘంలో పి.వి.ఎస్.ఎన్.ఎస్. రాజు,జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్యవతి జాతీయజెండాను ఆవిష్కరించారు.


తామరబ్బ యూపీ స్కూల్ విద్యార్థులకు సైకిళ్లను అందజేస్తున్న సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచ్ గుమ్మడపు దేవి

మాకవరపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం, పీహెచ్‌సీ వద్ద ఎంపీపీ సర్వేశ్వరరావు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటరమణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దామోదర్‌నాయుడు, సబ్ స్టేషన్ వద్ద ఏఈ బాలకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. బూరుగుపాలెంలో పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఆర్.దేవికకు రూ.5వేలు, కీర్తనకు రూ.2,500, సరస్వతికి రూ.1000 నగదును సర్పంచ్ వొబ్బలరెడ్డి రమణ, మాజీ ఎంపీపీ సత్యనారాయణ అందించారు. తూటిపాలలో స్థానిక యూత్ రూ.8 వేలతో విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు అందజేశారు. వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మి, రాజారావు, ఇమ్మానుయేలు సంస్థ డైరెక్టర్ జీవన్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక ఎంపీడీవోకార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భుజంగరావు, గుల్లేపల్లి పాఠశాలలో హెచ్ఎం వీరాంజనేయుడు, పాచిలవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ చంద్రశేఖర్‌లు జెండా ఆవిష్కరించారు. ఎ.కోడూరు హైస్కూల్‌లో విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ విన్యాసం అందరిని ఆకట్టుకుంది. కింతాడ గ్రామ సచివాలంలో సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, ఎంపీటీసీ పల్లా కన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి వై.అనురాధలు, గ్రామానికి చెందిన ఇద్దరు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు సిరపరపు త్రిమూర్తులు, చీపురపల్లి రామారావులను ఘనంగా దుశ్శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందించారు.


ఎల్.సింగవరంలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ వెంకట రాజారామ్


జెండావందనం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్


కేజే పురం హైస్కూల్ వద్ద పతాక ఆవిష్కరణ చేస్తున్న స్కూలు కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్

రోలుగుంట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.నాగమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అప్పలరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణారావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఆటల పోటీల్లో విజేతలకు కేజీబీవీలో ఎస్‌వో తులసి, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావుతో కలసి బహుమతులను అందజేశారు.

గొలుగొండ: స్థానిక ఎంపీడీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ గజ్జలపు మణికుమారి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏఎల్‌పురం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తారకేశ్వరరావు, గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామారావు, కృష్ణదేవిపేట రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ అటవీశాఖ జాతీయపతాకాలను ఆవిష్కరించారు.

చోడవరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. పార్టీ రాష్ట్రకార్యదర్శి ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, వైస్‌ఎంపీపీలు బైన ఈశ్వరరావు, శరగడం నాగేశ్వరరావు, జిల్లా యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గ శ్యామల పాల్గొన్నారు. సీహెచ్‌సీలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు జెండా ఎగురవేయగా వైద్యాధికారి దినేష్‌కుమార్ పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో ఆంజనేయులు, చోడవరం పంచాయతీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ, హార్డింజ్ గెస్ట్ హౌస్ వద్ద దేవదాయశాఖ ఈవో సత్యనారాయణమూర్తి, బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, గాంధీగ్రామంలో సర్పంచ్ గాడి అప్పారావు పాల్గొని మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ రామచంద్రరావు, చోడవరం కోర్టుల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి శంకరరావు జెండా ఎగురవేయగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు కామిరెడ్డి వెంకట్రావు, చీపురుపల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.చోడవరం పోలీసు స్టేషన్‌లో సీఐ అప్పలరాజు జెండా ఎగురవేయగా ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామారావు ,గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో ఎండీ వెంకటేశ్వరరావు జెండా ఎగురవేశారు.


జెండా వందనం చేస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


కింతలి వల్లాపురం సచివాలయం వద్ద పతాక ఆవిష్కరణ చేస్తున్న సర్పంచ్ రాంబాబు


రోలుగుంటలో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ నాగమ్మ


రోలుగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

బుచ్చెయ్యపేట: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు,పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు,పలు కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు.

నాతవరం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ లక్ష్మణమూర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.వేణుగోపాల్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్.భీమరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈకార్యక్రమాల్లో తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎంఈవోలు వరహాలబాబు, బ్రహ్మాజీ, నాతవరం, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిలు అపిరెడ్డి మాణిక్యం, సింగంపల్లి సన్యాసిదేముడు పాల్గొన్నారు.

దేవరాపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీటీసీ సత్యంతో కలిసి ఎంపీపీ బుల్లిలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి డి.వనజ సమక్షంలో ఎంపీపీ, జెడ్పీటీసీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా కానిస్టేబుల్ పోస్టులకు అర్హత సాధించిన 9 మందిని ఎస్ఐ సత్కరించారు. బేతపూడి కేజీబీవీలో ప్రిన్సిపాల్ సీహెచ్.భువనమాధురి ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ యలమంచిలి భారతి, స్థానిక సర్పంచ్ చల్లా లక్ష్మి జాతీయ జెండాకు వందనం చేశారు. స్థానిక విద్యార్థినులు చేసిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెనుగుపూడి డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో స్థానిక ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్‌పాల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో స్కూల్ కమిటీ చైర్మన్ ఇరటా నర్సింహమూర్తి, సభ్యులు ఉల్లి శ్రీను తదితర్లు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన ఫైర్‌జంప్ అబ్బుర పరిచింది.

గిరిజన విద్యార్థులకు రెండు సైకిళ్ల వితరణ

తామరబ్బ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు రెండు సైకిళ్లను తామరబ్బకు చెందిన గుమ్మడపు దేముడుబాబు వితరణగా అందజేశారు. సుమారు రూ. 15 వేల విలువ చేసే రెండు సైకిళ్లను శుక్రవారం స్థానిక సర్పంచ్ టోకురి రామకృష్ణ, ఉప సర్పంచ్ గుమ్మడపు దేవి, గుమ్మడపు మహేష్ చేతులు మీదుగా పంపిణీ చేశారు.


జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న నాతవరం తహసీల్దార్ వేణుగోపాల్


దేవరాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ సత్యం


కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన యువతీ, యువకులను సత్కరిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ


తెనుగుపూడి గురుకుల విద్యాలయంలో ఫైర్ జంప్ చేస్తున్న విద్యార్థి


వడ్డాది సచివాలయం వద్ద జెండా పండగలో పాల్గొన్న నాయకులు


చోడవరంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు


చోడవరం కోర్టులో జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శంకరరావు


గొలుగొండ ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ మణికుమారి


కృష్ణదేవిపేట స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ తారకేశ్వరరావు


జెండా ఎగరవేస్తున్న సర్పంచ్, జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత

ఉత్తమ సేవలకు పురస్కారాలు



ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు, సిబ్బందికి అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్ పురస్కారాలు అందజేశారు. కె.కోటపాడు ఎంపీడీవో కార్యాలయం ఏవో అప్పలరాజు, చోడవరం సీఐ అప్పలరాజు, తురకలపూడి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారిణి డి. సంధ్యారాణి, రోలుగుంట ఎంపీడీవో వి.ఎస్.నాగేశ్వరరావు , నాతవరం తహసీల్దార్ వేణుగోపాల్, బుచ్చెయ్యపేట లైన్ ఇన్‌స్పెక్టర్ నాగ అప్పారావు, కె.కోటపాడు ఎస్.ఐ ధనుంజయ్ , తామరం రైతు సేవా కేంద్రం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) పి.రామప్రసాద్ అవార్డులు అందుకున్నారు.

‘తాండవ కేంద్రంగా ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చేయాలి’

నాతవరం: మూడు జిల్లాల సరిహద్దులో ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తాండవ కేంద్రంగా ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చేయాలని కోఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. మండలంలో తాండవ రిజర్వాయర్ దిగువ ఉన్న శ్రీనల్లకొండమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ అఖిల పక్షం సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో గల ఐదు పంచాయతీలు, కాకినాడ జిల్లా రవతలపూడి, కోటనందూరు మండలాలకు చెందిన పలు పంచాయతీలు, అనకాపల్లి జిల్లాలో గొలుగొండ, నాతవరం మండలాలు పరిధిలో పది పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ముందుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులతో తాండవ ప్రత్యేక మండల సాధన కమిటీని ఏర్పాటు చేశారు. తాండవ మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కోఆప్షన్ సభ్యుడు, ఎంపీపీ మాట్లాడుతూ తాండవ మండలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాండవ మండల సాధన కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరు పట్టెం రాజుబాబు, వైఎస్సార్‌సీపీ నర్సీపట్నం అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి గంగరాజు, పీసా కమిటీ మాజీ కార్యదర్శి బత్తుల కృష్ణ, చమ్మచింత మాజీ ఎంపీటీసీ కాశపు నూకరాజు, టీడీపీ మండల కార్యదర్శి అప్పన విజయ్, సరుగుడు సర్పంచ్ బి.గంగరాజు, కె.వి. శరభవరం సర్పంచ్ వాకపల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు


మాట్లాడుతున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి



వైఎస్సార్‌సీపీ విభాగాలకు అధ్యక్షుల నియామకం

మాకవరపాలెం: వైఎస్సార్‌సీపీలో వివిధ విభాగాలకు మండల అధ్యక్షులను నియమిస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటంశెట్టి శ్రీను(బీసీ విభాగం), జె.కె.రాజు (సాంస్కృతిక విభాగం), రుత్తల లక్ష్మి (మహిళా విభాగం), బుద్దా రమణ(పంచాయతీరాజ్ విభాగం), అడిగర్ల సూరిబాబు(ప్రచార విభాగం), బంగారు గంగరాజు(ఆర్టీఐ విభాగం), షేక్ బాబ్జీ(మైనారిటీ విభాగం), రుత్తల రాజుబాబు(యువజన విభాగం), బేతా అప్పలనాజు(చేనేత విభాగం), కాయల శివ(వలంటీర్ల విభాగం), బంగారు అప్పలనాయుడు(వాణిజ్య విభాగం), రుత్తల వంశీ(విద్యార్థి విభాగం), బొట్టా తాతాజీ(సోషల్ మీడియా విభాగం), మట్ల చంటిబాబు(ఎస్సీ విభాగం), పక్కుర్తి సత్యనారాయణ(రైతు విభాగం)లను నియమించింది.

ఘనంగా అమ్మా భగవాన్ జన్మదిన వేడుకలు

కె.కోటపాడు : ఆనందపురంలో అమ్మా భగవాన్(అమ్మా పద్మావతి) 71వ జన్మదినాన్ని ఘనంగా జరిపారు. అమ్మా భగవాన్ భక్త సంఘం మండల అధ్యక్షుడు విన్నకోట సూర్యారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు 500 మందికి అన్నసమారాధన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వంటాకు అప్పాజీ, విన్నకోట అయ్యప్ప, మాజీ ఉప సర్పంచ్ వంటాకు మహేష్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా గ్రామసభలు

మాడుగుల రూరల్: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం మొక్కుబడిగా గ్రామ సభలు నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాలతో శుక్రవారం ఈ గ్రామ సభలు తూతూ మంత్రంగా జరిపారు. కె.జె.పురం సచివాలయంలో గ్రామ సభ నిర్వహిస్తుండగా కూటమి నాయకులు ఇప్పుడు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించడంతో మధ్యలో సభను ముగించారు.

శతశాతం ఇంటి పన్నుల వసూలు

కె.కోటపాడు : 2024–25 ఏడాదికి డి.అగ్రహారంలో శతశాతం ఇంటి పన్నులను ప్రజల నుంచి వసూలు చేసినట్టు పంచాయతీ కార్యదర్శి భాగ్యశ్రీ తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. పంచాయతీ ఆదాయ, వ్యయ వివరాలను సర్పంచ్ గున్నమ్మ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యశ్రీ తెలిపారు. ఈ ఏడాది రూ.49వేలు ఇంటి పన్ను వసూలుచేసినట్టు చెప్పారు.

మెరిట్ విద్యార్థులకు సత్కారం


గిడుతూరులో విద్యార్థులకు నగదు అందజేస్తున్న నిర్వాహకులు


వడ్డాదిలో మెరిట్ విద్యార్థులకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బుచ్చెయ్యపేట: వడ్డాది కోవెల అప్పనదొర జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మెరిట్ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సత్కరించి, ప్రోత్సాహక నగదు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన సాయి, కుసుమ, మమత, నోము శ్రీ సత్య, లక్ష్మి, జగన్, చంద్రకళకు ఇదే పాఠశాలలో 1991–92 సంవత్సరంలో టెన్త్ చదివిన విద్యార్థులు శుక్రవారం నగదు, ప్రశంసా పత్రాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోలిబాబు, రవి, వరహాలబాబు, నాగేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: గిడుతూరు ఉన్నత పాఠశాలలో పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు చిటికెల స్వామినాయుడు స్మారక పురస్కార అవార్డుల్లో భాగంగా నగదు బహుమతితోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు కామిరెడ్డి సంపత్,సంజన , జి.శ్రీలక్ష్మికి నగదు బహుమతులు అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నర్సీపట్నం డివిజన్:
నర్సీపట్నం, పాయకరావుపేట : 9010234557
చోడవరం : 9010210265
మాడుగుల : 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com